విషయము నంబరు :- 529.

విషయము:- 5 సంవత్సరముల క్లాజును తీసివేసి ముష్కలవానిపాలెము లేఔటులో మెసర్సు లిటిల్ ఏంజిల్స్ విద్యా సంస్థకు కేటాయించిన స్థలము యొక్క సేల్‌డీడ్ రిజిష్టరు చేయుట గురించి.

- - - - - - -

అజెండా నోటు :-

- - - - - - - -

ముష్కలవానిపాలెము లేఔటులో సెక్టారు 3లో 5711 చ.గ.ల స్థలమును మెసర్సు లిటిల్ ఏంజిల్స్ విద్యాసంస్థకు ప్రీమియం రేటు రూ. 60/-లు చ.గ.చొప్పున లీజు పద్ధతిపై 1986వ సంవత్సరములో స్కూలు భవనము కట్టుటకు కేటాయించడ మైనది.

మెసర్సు లిటిల్ ఏంజిల్స్ విద్యాసంస్థ కార్యదర్శితమ లేఖ ద్వారా తెలియ పరచిన దేమనగా మెసర్సు శ్రీనివాసా విద్యా పరిషత్, మెసర్సు వెంకటేశ్వర విద్యాపరిషత్, టింపెనీ స్కూలు మొదలగు వారికి స్కూలు భవనములు కట్టుటకు చ.గ.నకు రూ.1/- లు నుండి రూ. 20/- లకు నగరాభివృద్ధిచే అమ్మకపు పద్ధతిపై కేటాయించడ మైనదనియూ, అందువలన వీరికి కేటాయించిన స్థలమును లీజు పద్ధతిపై కాకుండా, అమ్మకము పద్ధతిపై కేటాయింపు చేయవలసినదిగా కోరిరి ఆ విధముగా చేసినచో వారికి స్టేట్ బ్యాంకు వారు స్కూలు బిల్డింగును కట్టుటకు స్థలమును తనఖా పెట్టుకొని, ఋణమును మంజూరు చేయుదురని తెలియ పరిచిరి. వీరికి బ్యాంకు వారు సేల్‌డీడ్ కావలయునని కోరిన లెటరు కాపీని పంపిరి.

పై విషయమును కూలంకషముగా పరిశీలించిన పిమ్మట నగరాభివృద్ధి సంస్థ ముందు ఉంచడ మైనది. నగరాభివృద్ధి సంస్థ రిజల్యూషను నం.352, తే 12-8-88 దీలో మెసర్సు లిటిల్ ఏంజిల్స్ విద్యాసంస్థ బాగుగా అభివృద్ధి చెందుచున్నదనియూ, మరియు స్కూలు బాగుగా పనిచేయుచున్నదని తలంచి లీజు పద్ధతిపై కాకుండా అమ్మకపు పద్ధతిపై మార్చుటకు తీర్మానించడ మైనది. మరియు గవర్నమెంటు ఉత్తర్వు నం.355, తే 4-7-1988 దీ నిబంధనల ప్రకారము మరియు స్కూలు భవనమును రెండు సంవత్సరముల లోపల నిర్మాణము పూర్తి చేయు షరతుపై మార్చుట అంగీకరించుటకు తీర్మానము చేయడ మైనది. బోర్డుయొక్క ఈ నిశ్చయమును ఈ కార్యాలయము ప్రొసీడింగ్సు తే 28-8-88 దీద్వారా తెలియపరచడ మైనది. గవర్నమెంటు ఉత్తర్వు నం. 355, ఎమ్.ఎ.తే 4-7-88 దీలో పొందపరచబడిన నిబంధనలను ఈ ఆఫీసు ప్రొసీడింగ్సు తే 28-8-88 దీతో కలపడ మైనది. అందులోని అనగా ప్రభుత్వ ఉత్తర్వులు నం.355, తే 4-7-88 దీలోని ఒక నిబంధన యేమనగా, ఈ స్థలముపైన హక్కును అనగా సేల్‌డీడ్‌ను కేటాయించిన తేదీ మొదలుకొని 5 సంవత్సరముల తరువాత మరియు నగరాభివృద్ధి సంస్థను సంతృప్తి పరచు విధముగా మరియూ ఇతర నిబంధనలకు అనుగుణ భవన నిర్మాణమును పూర్తి చేసిన తరువాత హక్కును మార్చుచేయ వలయును. ఈ నిబంధనలు కూడా ఈ ఆఫీసు ఉత్తర్వులు తే 28-8-88 దీలో చేర్చి పై సొసైటీకి తెలియ చేయడ మైనది.

పై నిబంధనల మీద మెసర్సు లిటిల్ ఏంజిల్స్ విద్యాసంస్థ తమ లేఖ ద్వారా తెలియ పరిచినదేమనగా, నగరాభివృద్ధి సంస్థవారు మొదటినుండి సేల్‌డీడ్ యీయవలసినదిగా కోరుచున్నారనియూ, అలా చేసినచో వారు ఋణమును యీ క్రింది విధముగా మంజూరు చేయుదు

... 2వ పేజీ.

కొనుటకు వీలవుతుందని తెలియ చేసిరి. బ్యాంకు వారు కూడా ఆ విధముగా ఋణమును మంజూరు చేయుటకు అంగీకరించినట్లును వారు తెలియ పర్చిరి.

1. ఈ సొసైటీవారు మిగిలిన స్థలము మొత్తము ఖరీదు రూ. 1,57,055/- లు బ్యాంకు వారు చెల్లించెదనియూ.,

2. రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా వారు చెల్లించెదరనియూ ;

3. భవన నిర్మాణము పూర్తి చేయుటకు కావలసిన ఋణము మంజూరు చేయుదురనియూ తెలిపిరి. వీరు ఇంకనూ తెలిపిన దేమనగా బ్యాంకు వారు సేల్ డీడ్‌ను మరియు స్థలమును బ్యాంకు కు తనఖాపెట్టినచో ఈ ప్రాజెక్టునకు అప్పు ఇచ్చుటకు అంగీకరించిరని తెలిపిరి. బ్యాంకు వారు కేటాయింపు ఉత్తర్వులోని 1వ నిబంధన వలన ఈ ప్రాజెక్టుకు అప్పు మంజూరు చేయుటకు వీలు కలుగుట లేదని ఇందువలన సేల్‌డీడ్‌లోని 1వ నిబంధనను తొలగించి సేల్‌డీడ్ యిచ్చినచో స్కూలు భవనమును కట్టుటకు అప్పు మంజూరగునని తెలిపిరి.

ఈ స్థలము యొక్క కేటాయింపు తే 10-4-86 దీ లోనే జరిగినది. అప్పటినుండి ఈ సంస్థ సేల్‌డీడ్ ఇచ్చినచో స్థలమును తనకాపెట్టి అప్పుమంజూరు చేసుకొనుదురని కోరిరి. ఈ విద్యాసంస్థ చిన్న చిన్న రూములను 1986 వ సంవత్సరములోనే నిర్మించి స్కూలు నడుపుచున్నారు. ఈ సంస్థ గ్రామోదయ స్కీము క్రింద నిరుద్యోగులైన పట్టభద్రులచే మరియు పోస్టుగ్రాడ్యుయేట్సుచే ప్రారంభించబడినది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యము బ్యాంకుద్వారా అప్పుతీసుకొని లేబరేటరీ, లైబ్రరీ, కంప్యూటరు మొదలగు సదుపాయములతో స్కూలును అభివృద్ధి పరచవలెనని. సేల్‌డీడ్ తనఖాపెట్టనిచో భవన నిర్మాణమునకు అగు ఖర్చును అప్పుగా మంజూరు చేయరు. గవర్నమెంటు ఉత్తర్వు నం.355, తే 4-7-88 దీ లోని నిబంధనలు ముందుముందు కేటాయించు కేసులకు మాత్రమేగాని పాతకేసులకు వర్తించదు.

పై కారణములచేత మరియు ఈ లిటిల్ ఏంజిల్స్ విద్యాసంస్థకు 1986 వ సంవత్సరములో స్థలమును ఈ జి.ఓ. రాకముందుగ కేటాయించుటచేతను, యీ సంస్థ కోరికను అనగా 5 సంవత్సరముల క్లాజును తొలగిరిచి మరియు సేల్ డీడ్‌ను వీరు మొత్తము ఖరీదును చెల్లించిన తరువాత యిచ్చే విషయమును నగరాభివృద్ధి సంస్థ బోర్డు ముందు అనుమతి కొరకు ఉంచడ మైనది.